# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 160 గుంటూరు, గురువారం 19- 02 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జ్‌లు
- నియోజక వర్గ ఇన్‌చార్జ్‌లు

కావలెను.



సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349




## హెరిటేజ్ సంస్థ లీగల్ నోటీసులు

**అమరావతి, ఫిబ్రవరి 18 క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు హెరిటేజ్ సంస్థ లీగల్ నోటీసులు పంపించింది. బొత్సకు హెరిటేజ్ సంస్థ తరపున లీగల్ నోటీసులు పంపించారు న్యాయవాది జి. మల్లిఖార్జున్‌రావు. అసత్య, నిరాధార ఆరోపణలతో సంస్థ ప్రతిష్టను దెబ్బతీసే కుట్రకు పాల్పడ్డారు అంటూ బొత్సకు హెరిటేజ్ లీగల్ నోటీసులు పంపించింది. అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ దశాబ్దాలుగా ప్రజల నమ్మకాన్ని పొందిన హెరిటేజ్ సంస్థపై తప్పుడు ప్రచారంపై ఆయన సమాధానం చెప్పాలంటూ నోటీసులో తెలిపింది. హెరిటేజ్ సంస్థను చట్టబద్ధంగా

2 లో

# ఏపీ అభివృద్ధికి కీలక అడుగు

# భారీ పెట్టుబడులకు ఆమోదం

**అమరావతి, ఫిబ్రవరి 18 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఉండవల్లి క్యాపు కార్యాలయంలో ఇవాళ(బుధవారం) 15వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చర్చించారు. ప్రధానంగా వివిధ రంగాలకు చెందిన కంపెనీల పెట్టుబడులపై మాట్లాడారు. మొత్తం రూ.37, 899 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా 56,692 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఐటీ, విద్యుత్, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల రంగాలకు చెందిన వివిధ పెట్టుబడి ప్రతిపాదనలకు ఎస్ఐపీబీలో ఆమోదం తెలిపారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, పి.నారాయణ, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్దన్ రెడ్డి, వాసంశెట్టి సుభాశ్, సీఎస్ కె.విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.





### టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై

## అసెంబ్లీలో చర్చకు సిద్ధం

**అమరావతి, ఫిబ్రవరి 18 క్రైమ్ కౌంటర్ న్యూస్):** టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో తాము చర్చకు సిద్ధమని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ప్రజాహితం గురించి ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని, ఆధారాలతో రావాలని వైసీపీ సభ్యులకు సవాల్ విసిరారు. టీటీడీ కల్తీ నెయ్యి విషయంపై చర్చకు సిద్ధమని నిన్న(మంగళవారం) సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో అనిత మాట్లాడారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ తమ ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులో అసలు అది నెయ్యి కాదని.. రసాయనాల మిశ్రమమని చెప్పిందని తెలిపారు. గతంలో కూడా పింక్ డైమండ్ గురించి వైసీపీ సభ్యులు సభ సమయాన్ని వృథా చేశారని విమర్శించారు. అధికారుల విచారణలో పింక్ డైమండ్ అనేది లేదని తేలిందన్నారు. హెరిటేజ్ 34 సంవత్సరాలుగా ఉన్న సంస్థ అని.. హెరిటేజ్ నుంచి దేవాలయాలకు నెయ్యి పంపిణీ చేయకూడదనే నిబంధన పెట్టుకున్నారని చెప్పుకొచ్చారు.

**సభలో రాద్ధాంతం చేస్తే కుదరదు..**

వైసీపీ సభ్యులు సంబంధం లేని విషయాలని సభకు తీసుకువచ్చి రాద్ధాంతం చేస్తే కుదరదని... ఆధారాలు ఉంటే రండి చర్చకు సిద్ధమని హోంమంత్రి అనిత సవాల్ విసిరారు. వైసీపీ నేతలకు దేవుడంటే లెక్క లేదని మండిపడ్డారు. టీటీడీ నెయ్యికి సంబంధించి సేకరణ లేని సంస్థకు జగన్ హయాంలో కాంట్రాక్ట్ ఇచ్చారని, ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని ఛాలెంజ్ చేశారు. ఎవరితోనైనా ఆడుకోండని.. కానీ వేంకటేశ్వరస్వామితో ఆటలాడొద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్‌లో రాసిన విషయాలని వైసీపీ సభ్యులు సభలో మాట్లాడుతున్నారని హోంమంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారు..**

సాక్షి పేపర్‌లో యాడ్‌ల కోసం రూ.600 కోట్ల ప్రభుత్వ ధనాన్నిదుర్వినియోగం చేశారని హోంమంత్రి అనిత ఆరోపించారు. వైసీపీ నేతల్లాగా తమకు దుర్బుద్ధి లేదని చెప్పుకొచ్చారు. వైసీపీ సభ్యులే కల్తీ లడ్డూ మీద వాయి దా తీర్మానం, ఇందాపూర్ డెయిరీ పైన వాయి దా తీర్మానం ఇచ్చారని ప్రస్తావించారు. మదన పల్లి చిన్నారి ఘటన విషయంలో నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. అతను చేసింది తప్పని.. అందుకే ఆత్మహత్య చేసుకున్నాడని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## ఎన్ని రోజులు జైల్లో పెట్టినా వెనక్కు తగ్గను: అంబటి రాంబాబు

**రాజమండ్రి, ఫిబ్రవరి 18 క్రైమ్ కౌంటర్ న్యూస్):** సంక్రాంతి లక్కీ డ్రా కేసులో వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఊరట లభించింది. గుంటూరు కోర్టు ఇవాళ (బుధవారం) ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలోనే రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి అంబటి విడుదల అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 18 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో తాను ఉన్నానని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కక్షగట్టి తనను జైల్లో పెట్టారని ఆరోపించారు. తనపై ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని.. వెనుకడుగు వేయనని స్పష్టం చేశారు. ప్రజలకు అన్ని విషయాలు చెబుతా..

తన ఇంటిపై ఏడు గంటలు దాడి జరిగిందని అంబటి రాంబాబు ప్రస్తావించారు. పోలీసులు ఉండగానే తన ఇంటిపై దాడి జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం తనపై చేసిన ఆరోపణలపై ప్రజలకు అన్ని విషయాలు




చెబుతానని అన్నారు. తనపై దాడిని చంద్రబాబు, లోకేశ్ మానిటరింగ్ చేశారని ఆరోపించారు. హోంమంత్రి వంగలపూడి అనిత కానిస్టేబుల్‌ను కూడా బదిలీ చేసే పరిస్థితుల్లో లేరన్నారు. ఎన్ని రోజులు జైల్లో పెట్టినా వెనక్కు తగ్గనని, ప్రజాస్వామ్యబద్ధంగా చంద్రబాబు ప్రభుత్వాన్ని కూలగొట్టేవరకు పోరాడతానని స్పష్టం చేశారు. రాజమండ్రి సెంట్రల్ జైలును ఓ శిక్షణా కేంద్రంగా తీసుకున్నానని అంబటి రాంబాబు పేర్కొన్నారు.

## మంత్రి నారా లోకేశ్‌పై ఉండవల్లి అరుణ్ కుమార్ ప్రశంసలు..

**రాజమండ్రి, ఫిబ్రవరి 18 క్రైమ్ కౌంటర్ న్యూస్) :** ఏపీ మంత్రి నారా లోకేశ్‌పై మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ ప్రశంసలు కురిపించారు. కర్నూలు కోవాబన్ వలీకి మంత్రి నారా లోకేశ్ అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. బీజేపీ అలయన్స్‌లో ఉండి ముస్లింకి లోకేశ్ అండగా నిలవడంపై అభినందించాలని పేర్కొన్నారు. రాజమండ్రిలో ఇవాళ(బుధవారం) మీడియాతో ఉండవల్లి మాట్లాడారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రావాల్సిన రూ.80 వేల కోట్ల కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని సూచించారు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు గడిచినా కూడా విభజన హామీలు ఇంకా అమలు కాలేదని పేర్కొన్నారు.

తిరుపతి లడ్డూ అంశాన్ని రాజకీయం చేయొద్దు.. విభజన వల్ల ఏపీకి జరిగిన అన్యాయంపై పోరాడటానికి సుప్రీంకోర్టులో ఓ అడ్వొకేట్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఉండవల్లి అరుణ్ కుమార్ కోరారు. తిరుపతి లడ్డూ అంశాన్ని రాజకీయం చేయటం మంచిది కాదన్నారు. లడ్డూ కల్తీ చేసిన వారిపై సిట్ నివేదిక ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఉన్న హెరిటేజ్, భారతి సిమెంట్స్ ప్రధాన కార్యాలయాలను అమరావతికి తీసుకురావాలని సూచించారు. వైసీపీ తరహాలోనే కూటమి ప్రభుత్వం కూడా కక్ష సాధింపు చర్యలకు వెళ్లకూడదని హితవు పలికారు. చంద్రబాబును జైల్లో పెట్టడం వల్ల జగన్‌కు నష్టమే జరిగిందని.. వైసీపీ నేతలను జైల్లో

2 లో



## ఇండియా ఏఐ సమ్మిట్‌కు అద్భుతమైన రెస్పాన్స్.



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్) ::** దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'కు అద్భుతమైన ఆదరణ లభిస్తోంది. భారీగా ప్రదర్శనకారులు, సందర్శకులు ఈ సమ్మిట్‌కు తరలివస్తున్నారు. సమ్మిట్‌కు లభిస్తున్న ఆదరణ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సమ్మిట్‌ను మరో రోజు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు మొదట కేంద్రం తెలిపింది. సమ్మిట్‌కు భారీ స్పందన వస్తుండడంతో 21వ తేదీ వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.అంతేకాదు.. ఎక్స్‌పో టైమింగ్స్‌లో కూడా మార్పులు చేసింది. సాయంత్రం 6 గంటలకు బదులుగా 8 గంటల వరకు పొడిగించింది. ఇక, ఈ సదస్సు కోసం 3 లక్షల మందికి పైగా తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఇప్పటి వరకు 2.5 లక్షల మంది సమిట్‌లో పాల్గొన్నారు. ఈ సమ్మిట్ కోసం కేంద్రం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసింది. మొత్తం పది వేదికల్లో 70 వేల చదరపు మీటర్లకు పైగా విస్తరించిన ప్రాంతంలో స్టాళ్లు, స్టార్టప్‌లు, ఏఐ వేదికలు కనువిందు చేస్తున్నాయి. 13 దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ సమిట్‌లో పాల్గొన్నట్లు తెలుస్తోంది.

2 లో

## ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాన్వాయ్‌కి ప్రమాదం..

**విశాఖపట్నం, ఫిబ్రవరి 18 క్రైమ్ కౌంటర్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాన్వాయ్‌కి స్వల్ప ప్రమాదం జరిగింది. ఇవాళ(బుధవారం) ఉదయం విశాఖపట్నంలోని సిరిపురం నుంచి పెద్ద వాల్తేరు వైపు వెళుతుండగా.. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో కాన్వాయ్‌లోని ఓ వాహనం హఠాత్తుగా బ్రేక్ వేసింది. దీంతో వెనక వైపుగా వస్తున్న మరో కాన్వాయ్ ముందున్న వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో వాహనం ముందు భాగం స్వల్పంగా దెబ్బతిన్నట్లు సమాచారం. ఎవరికీ ఎలాంటి గాయాలు, ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు, భద్రతా సిబ్బంది ఊపిరి



పీల్చుకున్నారు. అయితే, ఈ ప్రమాద సమయంలో పవన్ కల్యాణ్ కాన్వాయ్‌లో లేరని అధికారులు తెలిపారు. ఆయన్ని పికప్ చేసుకోవడానికి వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు.

# మంత్రి నారా లోకేశ్‌పై ఉండవల్లి అరుణ్ కుమార్ ప్రశంసలు..

పెడితే చంద్రబాబుకు కూడా నష్టమే జరుగుతుందని చెప్పుకొచ్చారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లింలను ఇబ్బందులకు గురి చేయటాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ఉండవల్లి అరుణ్ కుమార్ పేర్కొన్నారు.

## ఇండియా ఏఐ సమ్మిట్‌కు అద్భుతమైన రెస్పాన్స్.

గందరగోళంపై స్పందించిన కేంద్ర మంత్రి
ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో గందరగోళం నెలకొన్న సంగతి తెలిసిందే. రిజిస్ట్రేషన్ జాప్యం, సమన్వయ లోపంతో సమ్మిట్‌లో పాల్గొన్న ప్రతినిధులు ఇబ్బంది పడ్డారు. ఈ గందరగోళంపై కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందించారు. ఏఐ సమ్మిట్ అనేక అద్భుతమైన పరిష్కారాలను అందించిందని అన్నారు. చిన్న చిన్న లోపాలను వెంటనే పరిష్కరించామని చెప్పారు. సమ్మిట్‌లో ఇతర ఆవిష్కరణలు, పరిష్కారాలపై దృష్టిపెట్టడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. ఇబ్బందులు పడ్డ ప్రతినిధులకు క్షమాపణలు చెప్పారు.

## బొత్స సత్యనారాయణకు హెరిటేజ్ సంస్థ లీగల్ నోటీసులు

నడుపుతూ పారదర్శక విధానాలతో పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రశంసలు, గుర్తింపు పొందిందని హెరిటేజ్ సంస్థ పేర్కొంది.
పూర్తి స్థాయిలో ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ దేశంలోనే ప్రీమియం బ్రాండ్‌గా హెరిటేజ్ గుర్తింపు పొందిందని తెలిపింది. శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఉన్న బొత్స ఇతర వైసీపీ నేతలతో కలిసి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో తప్పుడు వ్యాఖ్యలతో సంస్థ ప్రతిష్టకు భంగం కలిగేలా అసంబద్ధ ఆరోపణలు చేశారని నోటీసులో పేర్కొంది హెరిటేజ్ సంస్థ. ఇందాపూర్ డైరీతో ఎటువంటి సంబంధం లేకపోయినా 2014 – 2019 మధ్య ఆ సంస్థ పేరుతో హెరిటేజ్ టీటీడీకి నెయ్యి సరఫరా చేసిందంటూ తప్పుడు ఆరోపణలు చేశారని చెప్పింది.
22 సంస్థలతో హెరిటేజ్ సిండికేట్ ఏర్పాటు చేసిందంటూ 33 ఏళ్ల చరిత్ర కలిగిన సంస్థపై నిరాధార ఆరోపణలు చేశారని హెరిటేజ్ సంస్థ తెలిపింది. పదేపదే తప్పుడు ఆరోపణలతో హెరిటేజ్‌పై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసేలా ఆరోపణలు చేశారని నోటీసులో ప్రస్తావించింది. సెక్షన్ 356 ఆఫ్ బీఎన్ఎస్ యాక్ట్ ప్రకారం సంస్థకు పరువు నష్టం కలిగించినందుకు బొత్స సమాధానం చెప్పాలని డిమాండ్ చేసింది. తక్షణమే బొత్స చేసిన నిరాధార ఆరోపణలకు క్షమాపణ చెప్పి ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కోరింది. లేని పక్షంలో బొత్సపై సివిల్ అండ్ క్రిమినల్ చర్యలు తీసుకుంటుందంటూ నోటీసులో హెరిటేజ్ సంస్థ స్పష్టం చేసింది.

## టెన్త్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి

**క్రైమ్ కౌంటర్ న్యూస్):** చిత్తూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 18 కొన్నేళ్లుగా పదో తరగతి ఫలితాలు తగ్గుముఖం పడుతున్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి.. ఈసారి మంచి ఫలితాలను సాధించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వంద రోజుల ప్రణాళికపై ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పాఠ్యాంశాల సామగ్రి, బోధన విధానాలు ఒకేలా ఉన్నప్పటికీ పరీక్షా ఫలితాల్లో తేడాలు కనిపిస్తే దానికి ఆ పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులదే బాధ్యత అన్నారు. పనితీరు మెరుగుపడని హెచ్‌ఎంలను అవసరమైతే బదిలీ చేసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. పాఠశాలల్లో క్రమశిక్షణ అత్యంత కీలకమని, క్రమశిక్షణ లోపిస్తే మొత్తం విద్యా వ్యవస్థ వైఫల్యంగా మారుతోందన్నారు. పాఠశాలల పనితీరు అధ్వాన్నంగా ఉన్న 25–30 శాతం పాఠశాలలను గుర్తించామని, అక్కడ నిరంతర పర్యవేక్షణ చేపడతామన్నారు. ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకొని బాధ్యతారాహిత్య సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల అధిక గైర్హాజరు ఉన్నపాఠశాలలపై ప్రత్యేక సమీక్షను నిర్వహిస్తామన్నారు. అద్భుత ఫలితాలను ఆశించడం లేదని, ఇక నుంచి కనీసం ఐదు నుంచి పదిశాతం మెరుగుదల ప్రతి పాఠశాలలో కనిపించాలన్నారు. పాఠశాలల్లో రాజకీయ పంచాయితీలు ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి బుధ, శుక్రవారాల్లో ఎంఈవోలు పాఠశాలలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య విషయాలు, వివి?ధ సబ్జెక్టుల్లో వెనుకబడ్డ సీ, డీ గ్రేడులోని విద్యార్థులు పురోగతి దిశలో వచ్చేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ఆర్వో ప్లాంట్ నిర్మాణం కోసం రూ.10లక్షలు మంజూరు చేస్తానని, ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. తవణంపల్లె, వి.కోట, బంగారుపాళ్యం, నగరి, ఎస్‌ఆర్‌పురం, జీడీ నెల్లూరు, రామకుప్పం, చిత్తూరు మున్సిపాలిటీలకు సంబంధించిన ఎంఈవోల పనితీరును సమీక్షించారు. ఈ సమావేశంలో డీఈవో రాజేంద్రప్రసాద్, ఎస్‌ఎ?సఏ పీడీ వెంకటరమణ, ఎంఈవోలు పాల్గొన్నారు.



# కన్నెగంటి హనుమంతు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన నాయకులు.

### పుల్లరి ఉద్యమ ఐపోరాట యోధుని సంస్మరణకార్య క్రమాలు ప్రారంభం.

**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.** పుల్లరి ఉద్యమకారుడు కన్నెగంటి హనుమంతు 104వ వర్ధంతి ని పురస్కరించుకొని జనవరి 28 నుండి ఫిబ్రవరి 22వ తేదీ వరకు కన్నెగంటి హనుమంతు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అఖిల భారత కన్నెగంటి హనుమంతు సేవా సంఘం అధ్యక్షులు నారాయణ శ్రీనివాసరావు అన్నారు.బుధవారం దుర్గిలోని గ్రంధాలయం వద్ద కాపు నాయకులతో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మాసాంతరం జరిపే సంస్మరణ కార్యక్రమ వివరాల గురించి చర్చించుకున్నారు.సంస్మరణ కార్యక్రమ పాంప్లెట్ ను విడుదల చేశారు.కన్నెగంటి హనుమంతు స్మారక శృతి వనంను అమరావతిలో ఏర్పాటుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయుటకు ప్రయత్నం చేయాలన్నారు.కోలట్ల గ్రామంలో ఉన్న కన్నెగంటి ఘాట్ అభివృద్ధికి కృషిచేయాలని తీర్మానించుకున్నారు.ముందుగా కన్నెగంటి హనుమంతు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,కాపు నాయకులు వెలిదండి గోపాల్,గుండాల వెంకటేశ్వర్లు,పులిహరి,భీమా అమరయ్య,ఆకుల లక్ష్మణ్,కటకం రామారావు,గోళ్ళ ఆంజినేయులు,తోటకూర వెంకటేశ్వర్లు వంకమళ్ళ కోటేశ్వరరావు,కన్నెగంటి శ్రీనివాసరావు,పులిబండ్ల వేణుగోపి,కొండాలచ్చయ్య,కొత్త గోపి,సూరె వెంకటేశ్వర్లు,



వెలిదండి శ్రీనివాసరావు,శెట్టిపల్లి నరసింహారావు మారుగుండ్ల వేణుగోపాల్,వెలిదండి గోపాల్,కటకం వీర వెంకట నారాయణ,కొప్పుల జానయ్య,రుద్రాలరవి,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేసిన పులిమెల మాణిక్యం.





**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం,ముటుకూరు గ్రామం ఎస్సీ కాలనీలో 10వ తరగతి విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు.10వ తరగతి అనేది జీవితంలో ఒక మొదటి మెట్టుగా భావించి చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు,పుట్టి, పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.చదువులో బాగా మార్కులు రాణించి ముటుకూరుకు రాష్ట్ర స్థాయిలో పేరు తీసుకురావాలని, విద్యార్థులకు పులిమెల మాణిక్యం సహాయంగా 10వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు,లూథరన్ చర్చి సంఘ కాపరి కటికల ఏసుదానం చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ క్రమం తప్పకుండా శ్రమిస్తే కష్టానికి తగ్గ ఫలితం వస్తుందని విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంఘ కాపరి కటికల ఏసుదానం,మరియమ్మ (పాస్టర్ అమ్మ) సంఘం డెలిగేట్ మాచర్ల యేసయ్య,ఆల్టర్నేట్ డెలిగేట్ మాచర్ల జార్జి,మాజీ డెలిగేట్ కుక్కమూడి ప్రసాద్,పులిమెల వెంకయ్య,మాచర్ల సామ్యేలు,పిసిసి మెంబర్స్ పులిమెల సిద్దు,మాచర్ల లూకయ్యా,కుక్కమూడి యలమంద,మాచర్ల ఆనందరావు మరియు పులిమెల చంద్రబాబు,మాచర్ల పున్నారావు,మాచర్ల సామేలు,మాచర్ల దేవదానం,మాచర్ల రామ్ చరణ్,పులిమెల ప్రసాద్,పులిమెల మరియకుమార్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించిన ఎమ్మెల్యే నక్క ఆనంద్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు గుంటూరు జిల్లా :** వేమురు నియోజకవర్గంలోని భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు గ్రామానికి చెందిన తమన్న ప్రకృతాంబ మరియు అమృతలూరు మండలం గోవాడ గ్రామానికి చెందిన అమృతలూరి జ్యోతి అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ వో సి) మంజూరు చేయాలని కోరుతూ వారి బిల్లులను వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద్ బాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం సహాయనిధి కార్యాలయానికి పంపించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ ఓ సి రూపంలో క్రింది మొత్తాలు మంజూరయ్యాయి1) తమన్న ప్రకృతాంబ కి 2,70,768



2) అమృతలూరి జ్యోతి కి 1,79,198
ఇద్దరికీ కలిపి మొత్తం 4,49,966 (నాలుగు లక్షల నలభై తొమ్మిది వేల తొమ్మిది వందల అరవై ఆరు రూపాయలు) మంజూరు చేయబడింది.
మంజూరు అయిన ఎల్ వో సి పత్రాలను మాజీ మంత్రి మరియు వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు బాధితుల కుటుంబ సభ్యులకు అందజేశారు.
ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కి మరియు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

## టీజీవీ మైనార్టీ కళాక్షేత్రాన్ని వినియోగించుకోవాలి

**క్రైమ్ కౌంటర్ న్యూస్):** కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 18 స్థానిక ఉస్మాని యా కళాశాల రోడ్డులో ఉన్న టీజీవీ మైనార్టీ కళాక్షేత్రాన్ని ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీ టీజీ వెంకటేశ అన్నారు. బుధవారం రాత్రి కళాక్షేత్రాన్ని ఆయన రిబ్బన కట్ చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంజాన మాసం ఆరంభం సందర్భంగా ముస్లింలు ఉప వాస దీక్షలు చేపట్టి నగరానికి శుభం కలిగేలా అల్లాను ప్రార్థించాలని కోరారు. టీజీవీ మైనార్టీ కళాక్షేత్రం భవిషత్తులో పాతబస్తీ ముస్లింల పండుగలు, ప్రత్యే క రోజుల్లో సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో మైనార్టీ కళాక్షేత్రం కన్వీనర్లు ఎస్ మహమ్మద్ మియా, ఎస్‌ఎండీ ఇనా యతుల్లా, రంగస్థల కళాకారులు బాలవెంకటేశ్వర్లు, శామ్యూల్, నౌమా న, మహబూబ్ ఖాన, యాగంటీశ్వరప్ప, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన కేజీ గంగా ధరరెడ్డి పాల్గొన్నారు. అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు: టీజీవీ మైనార్టీ కళా క్షేత్రంలో బుధవారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకు లను అలరించాయి. గజల్ గాయకుడు ఎస్.మహమ్మద్ మియా తన గీతా లతో ఆకట్టుకోగా, ఖవ్వాలీ గాయకుడు న్యామతుల్లా బృందం ప్రద ర్శించిన ఖవ్వాలీ ప్రేక్షకులను అలరింపజేసింది. హిందీ పాటల గాయ కులు హబీబ్, ఇబ్రహీంల బృందం నిర్వహించిన సంగీత విభావరి ప్రేక్షకులకు వీనుల విందు చేసింది.

# తిరునాళ్లకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి-ఎమ్మెల్యే జూలకంటి..





**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండల పరిధిలోని అడిగొప్పల శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా వేలాదిగా తరలివస్తున్న భక్తుల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం తిరునాళ్లకు సంబంధించిన గోడ ప్రతులను,ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పెద్ద ఎత్తున తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వసతి,తాగునీరు వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఆదిశేషు నాయుడు, ఆలయ ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు,సిబ్బంది పాల్గొన్నారు.





**క్రైమ్ కౌంటర్ న్యూస్ ఫ్యామిలీ తరఫునుంచి**రంజాన్ పవిత్ర మాసం మీ జీవితాలలో కొత్త వెలుగు నింపాలని.ఆ అల్లా ఆశీస్సులతో మీ ఇంటిల్లిపాది సుఖ సంతోషాలను వర్ధిల్లాలని కోరుకుంటూ రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు...

నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు, ప్రార్థనలు,ఖురాన్ పఠనంతో గడిపే ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ నెల ప్రారంభోత్సవ శుభాకాంక్షలు...

షేక్, షఫీ


క్రైమ్ కౌంటర్ రిపోర్టర్

# షాకింగ్ క్లిప్: టెహ్రాన్ సమీపంలో పేలుడు - 5,000 సమాధుల ప్రణాళికపై చర్చ!



**ఫిబ్రవరి 18 క్రైమ్ కౌంటర్ న్యూస్):** టెహ్రాన్‌లో పేలుడు లేదా అగ్నిప్రమాదం? వీడియో వైరల్ అయినా... అధికారిక వివరణ ఇదే.ఇంతకుముందు అమెరికా--ఇరాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నేపథ్యంలో టెహ్రాన్ రాజధాని సమీపంలోని పరంద్ ప్రాంతం వద్ద దట్టమైన పొగ కనిపించింది, దీంతో సామాజిక మాధ్యమాల్లో "పేలుడు సంభవించిందనే" వీడియోలు వైరల్ అయ్యాయి. అందులో క్షిపణులు లేదా డ్రోన్ దాడి జరిగినట్లు నెటిజన్లు అంచనాలు వ్యక్తం చేశారు.కానీ ఇరానియన్ స్టేట్ మీడియా మరియు స్థానిక అధికారులు దీనిని తప్పుడు ప్రచారంగా ఖండించారు. పరంద్‌లో పొగను చూసి సోషల్ మీడియాలో "పేలుడు జరిగిందని" ప్రచారం అయినా, టహాన పక్కన ఉన్న పొదల్లో చిన్న అగ్నిప్రమాదం కారణంగా మాత్రమే దట్టమైన పొగ ఎగిసిపోయిందని అధికారులు తెలిపారు. దట్టమైన పొగ కారణంగా భవనాలు, వాతావరణం అలుముకున్నట్టు వివరించారు. స్థానిక అగ్నిమాపక విభాగం దుమకుతున్న అగ్గిని అదుపులోకి తెచ్చేందుకు పనిలో ఉన్నట్లు కూడా వెల్లడించారు.ప్రచారాల్లో కనిపిస్తున్న వీడియోలు వాస్తవానికి ఘటనా స్థలంలో తీసిన పలు వీడియోలు అయినా, "పేలుడు" భయంకర ఘటన జరిగింది అనే అధికారిక ధృవీకరణ ఇంకా రావడం లేదు. అలాగే ఇలాంటి దట్టమైన పొగలు తరచుగా పరంద్ ప్రాంతంలో సహజంగానే కనిపిస్తుంటాయని కూడా స్థానికులు వెల్లడించారు.ఇక అమెరికా--ఇరాన్ మధ్య అణు చర్చలు జెనీవాలో జరుగుతున్న సమయంలో జరగడంతో ఈ సంఘటనపై ఉద్రిక్తత మరింత పెరిగింది. చర్చల సందర్భంలో ఇరాన్ కొన్ని గంటల పాటు హార్మూజ్ జలసంధిని మూసివేసినట్లు, మరోవైపు సైనిక చర్యలు చేపట్టినట్లు కూడా అక్కడి మీడియా కథనాలు ఉన్నాయి --- ఇవన్నీ పరిస్థితిని ఇంకా ఉద్రిక్తంగా చూపుతున్నాయి.ఇన్?లో వ్యాప్తి చెందిన మరొక వీడియోలో టెహ్రాన్-జనిత పొగను విశేషంగా చూపినప్పటికీ, దీనిపై అధికారికంగా పటిష్టమైన సమాచారాలు రావలేదు. సామాజిక మాధ్యమాల్లో పటిష్ట ధృవాలేకుండా ప్రచారాలను వ్యాప్తి చేయడంపై పరంద్ ప్రాసిక్యూటర్ జనరల్ హెల్మింగా హెచ్చరించారు.కొన్ని సామాజిక వర్గాల ప్రచారాల్లో టెహ్రాన్ శివారులో 5,000 మంది అమెరికా సైనికుల మృతదేహాలను పూడ్చడానికి ప్రత్యేక సమాధులు సిద్ధం చేస్తున్నట్లు కూడ ప్రచారాలు ఉన్నాయి. అయితే వీటికి సంబంధించిన అధికారిక సమాచారాలు లేదు మరియు దీనిని అధికార మీడియా ధృవీకరించలేదు --- అందువల్ల దీనిపై స్పష్టమైన సమాచారం కోసం అధికారిక వేదికల ప్రకటనలను వేచి చూడాల్సి ఉంటుంది.

# స్వర్గీయ రామదాసు వర్ధంతి అన్నదానం



**బిక్కవోలు క్రైం కౌంటర్ పిబ్రవరి 18**విజయనగరం జిల్లా కరివిడి గ్రామం కి చెందిన స్వర్గీయ తీడ రామదాసు వర్ధంతి సందర్భంగా వారి కుమార్తె భారతి అల్లుడు శ్రీనివాస్ లు బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం లోని కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ రోజు మూడు పూటలా అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు. ఈ అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని స్వర్గీయ రామదాసు ఆత్మ శాంతి కోసం ప్రార్ధన చేశారు. కీర్తి శేషులు రామదాసు అల్లుడు శ్రీనివాస్ కొమరిపాలెం శ్రీ మురళి మోహన రైస్ మిల్లు నందు పనిచేస్తూ ఉంటారు. తన మామయ్య పై అభిమానం గౌరవం ప్రేమ తో ఈ అన్నదానం జరిపించి అందరూ ఆయనను తలచుకొనేలా చేశారు. ఈ సందర్బంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు మామయ్య తండ్రితో సమానం అని చెపుతూ శ్రద్ధాంజలి ఘటించి అయన ఆత్మశాంతి కోరుతూ నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా కీర్తి శేషులు రామదాసు కుమార్తె భారతి తండ్రి ఆత్మ శాంతి కోరుతూ నివాళులు అర్పించారు.

ప్రతీ సంవత్సరం స్వర్గీయ రామదాసు వర్ధంతి సందర్బంగా భారతి శ్రీనివాస్ దంపతులు తప్పనిసరిగా ఇక్కడ అన్నదానం చేస్తూ ఉంటారని ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి తెలిపారు ఈ సందర్బంగా అయన స్వర్గీయ రామదాసు ఆత్మశాంతి కోరుతూ శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

# ప్రభుత్వ భూమిపై కన్ను

## ఆదోనిలో వైసీపీ నాయకుల నిర్వాకం
## అధికారుల అండతో రికార్డుల మాయాజాలం
## అడ్డుకున్న బీజేపీ శ్రేణులు

**క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆదోని, ఫిబ్రవరి 18 పట్టణ పరిసరాల్లో భూ ఆక్రమణదారులు బరి తెగిస్తున్నారు. ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు... రికార్డులు మార్చేయడం, రాత్రికిరాత్రే వెంచర్లు వేసేయడం పరిపాటిగా మారింది. తాజాగా శుక్రవారంపేట పర్వతాపురం గ్రామ పరిధిలోని రూ.కోట్ల విలువైన ప్రభుత్వ రస్తా పరంబోకు భూమిపై వైసీపీ నాయకుల కన్ను పడడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. శుక్రవారంపేటలోని సర్వే నంబర్ 314లోని 3.30 ఎకరాల భూమి ఆర్ఎ?సఆర్ రికార్డుల ప్రకారం' ప్రభుత్వ రస్తా పరంబోకు'. అంటే ఇది ప్రజలందరికీ చెందాల్సిన దారి. అయితే గత ప్రభుత్వ హయాంలో అధికారబలంతో ఒక వైసీపీ నాయకులు, అప్పటి అధికారులను మచ్చిక చేసుకుని ఈ భూమిని తమ బంధువుల పేరిట మార్పించుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా 'ఫ్రీ హోల్డ్' చేయించుకుని, ఆపై ప్లాట్లు వేసేందుకు సిద్ధమయ్యారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఫ్రీ హోల్డ్ భూములను తిరిగి హోల్డ్‌లో ఉంచాలని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఆదోనిలోని కొంతమంది అధికారులు పాత అలవాట్లను మానుకోకుండా వైసీపీ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం మారినా, క్షేత్రస్థాయిలో అక్రమాలకు అడ్డుకట్ట పడకపోవడంపై విమర్శలు వస్తున్నాయి.

క్షేత్రస్థాయిలో బీజేపీ వర్సెస్ వైసీపీ మాటల యుద్ధం..

బుధవారం శుక్రవారంపేటలోని వివాదాస్పద భూమి వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీజేపీ నాయకులు అక్కడికి చేరుకుని భూమిని పరిశీలిస్తుండగా వైసీపీ నేత వెంచర్ యజమాని తన అనుచరులతో అక్కడికి చేరుకున్నారు. మేము ఈ భూమిని రూ.82 లక్షలకు కొనుగోలు చేశామని, తమ దగ్గర పక్కా ఆధారాలు ఉన్నాయంటూ ఆయన వివరించారు. ప్రభుత్వ రస్తా పరంబోకు భూమిని అమ్మే హక్కు ఎవరికి ఉంది..? తప్పుడు రికార్డులతో కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆస్తిని ఎలా కాజేస్తారు...? ఈ సందర్భంగా ఇరువర్గాల మధ్య గంటసేపు వాగ్వాదం కొనసాగింది.

ఎక్కడ చూసినా ఆక్రమణలే..



ఆదోని నియోజకవర్గవ్యాప్తంగా ఇటీవల కాలంలో వైసీపీ నేతలు ఎక్కడ పడితే అక్కడ ప్రభుత్వ స్థలాలను, చెరువు పోరంబోకులను ఆక్రమిస్తున్నట్లు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. నిరుపేదలకు ఇళ్ల పట్టాల పేరుతో పక్కదారి పట్టించడం, వాగులు, వంకలను పూడ్చివేసి అక్రమ వెంచర్లు వేయడం, అధికారులను బెదిరించి లేదా ప్రలోభాలకు గురిచేసే రికార్డులు తారుమారు చేయడం, ఇలాంటి ఉదంతాలు జిల్లావ్యాప్తంగా నిత్యకృత్యమయ్యాయని, ఆదోనిలో ఈ 3.30 ఎకరాల భూమి కేవలం మచ్చుతునక మాత్రమేనని బీజేపీ నాయకులు ఆరోపించారు.

తక్షణమే విచారణ జరపాలి....

ప్రభుత్వ భూములను కాపాడడంలో రెవెన్యూ యంత్రాంగం విఫలమైతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఎన్డీఏ కూటమి నాయకులు హెచ్చరిస్తున్నారు. సర్వే నంబర్ 314పై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ఈ విషయంపై తహసీల్దార్ శేషఫణిని ఆంధ్రజ్యోతి వివరణ కోరగా..... తనను ఏమీ అడగవద్దని, తన దగ్గర ఎలాంటి సమాచారం లేదని, రెండు రోజులు ఆగితే తప్పా నేనేమి చెప్పలేనని అన్నారు. పట్టానా? ప్రభుత్వ భూమినా? అని అడిగినా.. తన దగ్గర ఎలాంటి సమాచారం లేదు. వీఆర్వోని, ఆర్ఐని అడిగి తెలుసుకుని పూర్తి వివరాలు తెలుసుకున్న వెంటనే మీకు సవనీయంగా తెలియపరుస్తానంటూ సమాధానమిచ్చారు.

# వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చెయ్యండి



**క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 18ఆళ్లగడ్డ పట్టణంలోని యాభై పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయ్యాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కోఆరు. బుధవారం అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతూ వైద్య సదుపాయాలు సక్రమంగా లేక తన తల్లితండ్రులు భూమా శోభానాగిరెడ్డి, భూమా నాగిరెడ్డిని కాపాడుకోలేక పోయామన్నారు. శోభానాగిరెడ్డి ప్రమాదంలో గాయాలైన సమయంలో ఆళ్లగడ్డ నుంచి, నంద్యాల అక్కడి నుంచి హైదరాబాదుకు తీసుకుపోయేలోపు గోల్డన్ అవర్ దాటి ఆమె ప్రాణాలు కాపాడుకోలేక పోయామన్నారు. అలాగే తప తండ్రి భూమా నాగిరెడ్డికి హార్ట్ఆటాక్ వచ్చినప్పుడు నంద్యాలకు అక్కడి నుంచి హైదరాబాద్ కు తీసుకెళ్లే లోపు చనిపోయారన్నారు. ఇకపై ఏ కుటుంబానికి ఇలా కాకూడదని, మంత్రికి వివరించామన్నారు. కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి ఉండటంతో అధికంగా ప్రాణనష్టం సంభవిస్తోందఅన్నారు. తీవ్రంగా గాయపడ్డవారిని చూడలేక నంద్యాల, కర్నూలు, ప్రొద్దుటూరు, కడప ఆసుపత్రులకు ఒకే ఏడాదిలో వెయ్యి కేసులు పంపారన్నారు.

చర్యలు తీసుకుంటాం: వైద్య ఆరోగ్య శాఖా మంత్రి

ఇందుకు స్పందించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుఆర్ యాదవ్ సీఎం దృష్టికి తీసుకుపోయి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వంద కిలోమీటర్‌కు ఒక ట్రామా సెంటర్ నిర్మించాలని ప్రతిపాదనలు పెట్టామన్నారు.

# సినిమా



## జగపతిబాబు కామెంట్స్ వైరల్

టాలీవుడ్ వెండితెరపై జగపతిబాబు, సౌందర్య లది సూపర్ హిట్ జోడీ. వీరి కాంబినేషన్ లో పలు సూపర్ హిట్ సినిమాలు వచ్చాయి. ముఖ్యంగా ఈ జోడీ నటించిన సినిమాలు ఫ్యామిలీ ఆడియెన్స్ కు తెగ నచ్చేశాయి. పెళ్లి పీటలు, ప్రియరాగాలు, సర్దుకుపోదాం రండి, దొంగాట, అంతఃపురం.. ఇలా ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో కలిసి నటించారు సౌందర్య, జగ్గూబాయ్. సినిమాల్లోనే కాదు ఆఫ్ స్క్రీన్ లోనూ ఈ ఇద్దరికీ మంచి స్నేహం ఉండేది. ఈ నేపథ్యంలో సౌందర్యతో తనకున్న అనుబంధాన్ని ఇప్పటికే పలు సందర్భాల్లో పంచుకున్నారు జగ్గూభాయ్. అయితే సౌందర్యతో పాటు ఆమె సోదరుడు అమర్నాథ్ కూడా జగపతిబాబుకు మంచి స్నేహితుడట. ఆ స్నేహం వల్లే వీరి కుటుంబాల మధ్య కూడా మంచి అనుబంధం ఏర్పడిందట. ఈ విషయాన్ని స్వయంగా జగ్గూభాయే ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. అదే సమయంలో హెలికాప్టర్ ప్రమాదంలో సౌందర్య, అమర్నాథ్ చనిపోయినప్పటి చేదు జ్ఞాపకాలను ఓ సందర్భంలో షేర్ చేసుకున్నారు.

2004లో జరిగిన ఓ హెలికాప్టర్ ప్రమాదంలో సౌందర్యతో పాటు ఆమె సోదరుడు అమర్నాథ్ కూడా కన్నుమూసిన సంగతి తెలిసిందే. దీని గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన జగపతిబాబు.. ' ఆరోజు నాకు ఫోన్ వచ్చింది.. సౌందర్య చనిపోయిందని చెప్పారు. ఆ సమయంలో నేను విదేశాల్లో ఉన్నాను. వెంటనే నేను అమర్ (సౌందర్య సోదరుడు) ఎలా ఉన్నాడు అని అడిగాను. అతనికి ఏమైనా జరిగితే మాత్రం నాకు చెప్పొద్దు అని వెంటనే ఫోన్ పెట్టేశాను. కానీ విధి చాలా బలీయమైనది, ఆ ప్రమాదంలో సౌందర్యతో పాటు అమర్‌నాథ్ కూడా ప్రాణాలు కోల్పోయారు. ప్రాణ స్నేహితుడిని కోల్పోవడం తనను సగం చంపేసినంత పని చేసింది' అని జగపతిబాబు ఎమోషనల్ అయ్యారు.

కాగా ప్రస్తుతం సౌందర్య తల్లితో కానీ, ఆమె కుటుంబ సభ్యులతో తాను టచ్‌లో లేనని నటుడు జగపతి బాబు తెలిపారు. అప్పటికీ, ఇప్పటికీ పరిస్థితులు చాలా మారిపోయాయని ఆయన అన్నారు. అయితే సౌందర్య తల్లి ప్రస్తుత పరిస్థితి గురించి నేరుగా తెలియకపోయినా, ఆమె బాగానే ఉన్నారని విన్నానని జగ్గూభాయ్ చెప్పారు. గతంలో వారి కుటుంబంలో ఆస్తి సంబంధిత సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయని, అయితే అవి ఇప్పుడు పరిష్కారమయ్యాయని తాను విన్నానని జగపతి బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం సౌందర్యతో ఆమె ఫ్యామిలీపై ఈ సీనియర్ నటుడు చేసిన కామెంట్స్ నెట్టింట బాగా వైరలవుతున్నాయి.





## భోజనం తర్వాత హోటళ్లలో సోంపు ఎందుకు ఇస్తారో తెలుసా?

భోజనం తర్వాత సోంపు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు లెక్కకు మించి ఉన్నాయి. జీర్ణక్రియను మెరుగుపరచడం నుంచి రక్త ప్రసరణ, కంటి ఆరోగ్యం వరకు సోంపు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. అందుకు ప్రతి ఇంటి వంట గదిలో ఇది తప్పక ఉంటుంది. అలాగే హోటళ్లలో భోజనం తర్వాత ప్లేట్‌లో సోంపు, చక్కెర వడ్డిస్తారు. ఇది కేవలం ఆతిథ్య మర్యాద మాత్రమే కాదు, దీని వెనుక గొప్ప ఆరోగ్య శాస్త్రం ఉంది. చాలా మంది దీనిని కేవలం నోరు శుభ్రం చేసుకునేందుకు ఉపయోగపడే పదార్థంగా భావిస్తారు. కానీ సోంపు ఔషధ గుణాల నిధి. సోంపులో ఉండే సహజ నూనెలు కడుపులో జీర్ణ రసాల స్రావాన్ని పెంచడంలో సహాయపడతాయి. ఇది ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. మీరు అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుంటే భోజనం తర్వాత కొంచెం సోంపు తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.అలాగే భోజనం తిన్న తర్వాత నోటిలో బ్యాక్టీరియా పేరుకుపోతుంది. దీనివల్ల దుర్వాసన వస్తుంది. మెంతులలోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఈ క్రిములను చంపుతాయి. ఇది శ్వాసను తాజాగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. నేటి వేగవంతమైన జీవితంలో అసిడిటీ సమస్య సర్వసాధారణంగా మారింది. శరీరంలో పిత్తాన్ని తగ్గించడానికి సోంపు సహాయపడుతుంది. తరచుగా గుండెల్లో మంటతో బాధపడేవారికి, సోంపు తినడం సహజమైన, ప్రభావవంతమైన నివారణ అని నిపుణులు సూచిస్తున్నారు.

సోంపులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. దీనిలోని విటమిన్ ఎ కంటి దృష్టిని మెరుగుపరచడానికి సహజ పోషకంగా పరిగణించబడుతుంది. సోంపు శరీరం నుంచి విషపూరిత అంశాలను తొలగించడం ద్వారా రక్తాన్ని శుద్ధి చేయడానికి కూడా పనిచేస్తుంది. ఇది చర్మానికి సహజమైన మెరుపును ఇస్తుంది. సోంపు రుచికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా మంచిది. అందుకే భోజనం తర్వాత మీ రోజువారీ అలవాట్లలో సోంపు చేర్చుకోవడం వల్ల సత్ఫలితాలను పొందవచ్చు.



## అమ్మబాబోయ్.. పెద్ద కథే ఉందిగా..

చికెన్ అంటే చాలు.. నాన్‌వెజ్ ప్రియులు లొట్టలేసుకుంటూ మరి తింటారు.. చికెన్ ఫ్రై, కర్రీ, తందూరి, చికెన్ పచ్చడి.. ఇలా ఎన్నో రకాలుగా చేసుకుని ఇష్టంగా తింటారు. అయితే.. కొందరికి ముక్క లేనిదే ముద్ద దిగదు.. అవును.. చాలా మంది డైలీ నాన్ వెజ్ తినడాన్ని ఇష్టపడతారు.. ఇక కొందరైతే డైలీ చికెన్ ను తింటారు.. చికెన్ లో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. మంచి ప్రోటీన్ వనరుగా కోడి మాంసం గుర్తింపు పొందింది.. అయితే ప్రతిరోజూ చికెన్ తినడం ఆరోగ్యకరమేనా అనే సందేహం చాలామందిలో ఉంటుంది. డైటీషియన్ల ప్రకారం.. చికెన్ మంచిదే అయినప్పటికీ, దానిని ప్రతిరోజూ తీసుకోవడం సరికాదని సూచించారు. వారానికి ఒకటి లేదా రెండుసార్లు, లేదా గరిష్టంగా మూడుసార్లు మాత్రమే తీసుకోవడం ఆరోగ్యానికి ప్రయోజనకరమని పేర్కొంటున్నారు.చికెన్‌లో ప్రధానంగా రెండు రకాలు ఉన్నాయి: దేశీ చికెన్ (నాటు కోడి), బాయిలర్ చికెన్. పోషకపరంగా దేశీ చికెన్‌కే ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొంటున్నారు. దేశీ చికెన్‌లో ప్రోటీన్ కంటెంట్ బాయిలర్ చికెన్ కంటే అధికంగా ఉంటుంది. ఉదాహరణకు, దేశీ చికెన్‌లో 100 గ్రాముల ప్రోటీన్ లభిస్తే, బాయిలర్ చికెన్‌లో కేవలం 50-60 గ్రాముల వరకు మాత్రమే లభించే అవకాశం ఉంది. అధిక ప్రోటీన్ కలిగిన దేశీ చికెన్ శరీరాన్ని బలోపేతం చేయడానికి, వెన్నెముకకు మద్దతు ఇవ్వడానికి సహాయపడుతుంది. అయితే.. బ్రాయిలర్ చికెన్ తో పోలిస్తే.. దేశీ చికెన్ ధర ఎక్కువగా ఉంటుంది. ఇటు ఆర్థికంగా.. అటు శరీర అవసరాలకు అనుగుణంగా చికెన్ ను ఎంచుకోవడం ఉత్తమం..

చికెన్ తయారీ పద్ధతి కూడా ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. రోటీ, ఉడకబెట్టిన, గ్రిల్డ్ లేదా తందూరి చికెన్ వంటివి తీసుకోవచ్చు.. కానీ అధికంగా మసాలాలు వాడకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చికెన్ వండేటప్పుడు రుచి, వాసన కోసం చాలామంది మసాలాలను అధికంగా ఉపయోగిస్తారు. అయితే, ఈ మసాలాలు క్యాన్సర్ కణాల పెరుగుదలకు దారితీయవచ్చని, క్యాన్సర్ లేనివారిలో కూడా దీనికి అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదాన్ని నివారించడానికి, రుచి కోసం ఇంట్లో తయారుచేసిన ధనియాల పొడి, మిరియాల పొడి, కరివేపాకు పొడి వంటి సహజ మసాలాలను ఉపయోగించవచ్చు.. బయట లభించే ప్యాక్డ్ మసాలాలను వీలైనంతవరకు తగ్గించడం మంచిది.ప్రతిరోజూ చికెన్ తింటే ఏమవుతుంది..

ప్రతిరోజూ చికెన్ తినడం వల్ల శరీరం దానిని భరించలేకపోవచ్చు.. జీర్ణక్రియ సమస్యలు తలెత్తవచ్చు. కొందరు "చికెన్ తింటే వేడి చేస్తుంది" లేదా "పడట్లేదు" అని చెబుతుంటారు. దీనికి కారణం తరచుగా అధిక మసాలాలు, నూనెతో కూడిన వంటకాలు లేదా రోజువారీ తీసుకోవడమేనని నిపుణులు పేర్కొంటున్నారు.. అధికంగా తీసుకుంటే జీర్ణం కాకపోవడమే కాకుండా, చికెన్‌పై ఆసక్తి కూడా తగ్గిపోతుంది.

## ట్వంటీ20 వరల్డ్ కప్.

టీ20 వరల్డ్ కప్ 2026లో గ్రూప్ స్టేజ్ చివరి అంకానికి చేరుకుంది. ఇప్పటికే వరుసగా మూడు విజయాలతో అజేయంగా నిలిచి, సూపర్-8 బెర్తును ఖరారు చేసుకున్న టీమిండియా.. బుధవారం తన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో తలపడుతోంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ పోరులో టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. సూపర్-8లో సౌతాఫ్రికా వంటి బలమైన జట్టుతో తలపడనున్న నేపథ్యంలో ఈ మ్యాచ్‌ను భారత్ ఒక ప్రాక్టీస్ సెషన్‌లా భావిస్తోంది. మరోవైపు ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించిన నెదర్లాండ్స్.. పటిష్టమైన భారత్‌ను ఓడించి గౌరవప్రదంగా ఇంటికి వెళ్లాలని చూస్తోంది.ఈ మ్యాచ్ ముఖ్యంగా టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మకు చావోరేవో లాంటిది. ఈ వరల్డ్ కప్‌లో ఇప్పటివరకు ఆడిన మ్యాచ్‌ల్లో అతను ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. పాకిస్థాన్, అమెరికా వంటి జట్లతో జరిగిన కీలక పోరుల్లో అభిషేక్ కనీసం ఖాతా తెరవకుండానే (డకౌట్) పెవిలియన్ చేరాడు. సూపర్-8లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలంటే నెదర్లాండ్స్‌పై భారీ స్కోరు సాధించడం అతనికి ఎంతో ముఖ్యం. అహ్మదాబాద్ పిచ్ సాధారణంగా బ్యాటింగ్‌కు అనుకూలిస్తుంది కాబట్టి, అభిషేక్ తన పాత ఫామ్‌ను అందిపుచ్చుకుంటాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా ఫీల్డింగ్‌లో ఒక అరుదైన రికార్డుకు చేరువలో ఉన్నాడు. టీ20ల్లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన భారతీయుడిగా రోహిత్ శర్మ (65 క్యాచ్‌లు) పేరిట ఉన్న రికార్డును అధిగమించేందుకు హార్దిక్ (63 క్యాచ్‌లు)కు మరో మూడు క్యాచ్‌లు మాత్రమే అవసరం. చరిత్ర పరంగా చూస్తే భారత్ నెదర్లాండ్స్ జట్లు అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు నాలుగు సార్లు తలపడగా.. ఆ నాలుగు సార్లూ టీమిండియానే విజయం వరించింది. 100 శాతం విన్నింగ్ రికార్డుతో ఉన్న భారత్, ఈ మ్యాచ్‌లోనూ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. అహ్మదాబాద్ స్టేడియంలో భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం ఉన్నందున, అభిమానులకు పరుగుల విందు ఖాయమనిపిస్తోంది. సూపర్-8 రౌండ్‌కు వెళ్లే ముందు భారత్ తన విజయ పరంపరను ఇలాగే కొనసాగించాలని పట్టుదలగా ఉంది.




## సాహిబ్‌జాదా ఫర్హాన్ ఊచకోత.

టీ20 వరల్డ్ కప్ 2026లో పాకిస్థాన్ జట్టు ఎట్టకేలకు ఊపిరి పీల్చుకుంది. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో నమీబియాపై 102 పరుగుల భారీ విజయంతో ఘనంగా సూపర్-8 రౌండ్‌లోకి దూసుకెళ్లింది. కొలంబో వేదికగా జరిగిన ఈ పోరులో పాక్ బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణించి పసికూనను మట్టికరిపించారు. ఈ గెలుపుతో ఈ మెగా టోర్నీలో సూపర్-8కు చేరిన ఎనిమిదో, ఆఖరి జట్టుగా పాకిస్థాన్ నిలిచింది. ఇప్పటికే భారత్, జింబాబ్వే సహా ఏడు జట్లు తదుపరి రౌండ్‌కు చేరుకోగా, ఇప్పుడు పాక్ కూడా ఆ జాబితాలో చేరింది.

ఈ మ్యాచ్‌లో పాక్ విజయంలో ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ హీరోగా నిలిచాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచే నమీబియా బౌలర్లపై విరుచుకుపడ్డ ఫర్హాన్.. కేవలం 58 బంతుల్లోనే 100 పరుగులు చేసి సెంచరీ మార్కును అందుకున్నాడు. అతనికి తోడుగా కెప్టెన్ సల్మాన్ ఆగా 38 పరుగులతో రాణించగా, ఆఖర్లో షాదాబ్ ఖాన్ కేవలం 22 బంతుల్లోనే 1 ఫోర్, 3 సిక్సర్లతో 36 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. దీంతో పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 199 పరుగుల భారీ స్కోరు సాధించింది.

అనంతరం 200 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నమీబియాకు పాక్ బౌలర్లు చుక్కలు చూపించారు. ఆది నుంచే వికెట్లు కోల్పోతూ వచ్చిన నమీబియా జట్టు ఏ దశలోనూ పాక్‌కు పోటీ ఇవ్వలేకపోయింది. పాక్ బౌలర్ల ధాటికి నమీబియా కేవలం 97 పరుగులకే కుప్పకూలింది. దీంతో పాక్ 102 పరుగుల భారీ తేడాతో విజయాన్ని అందుకుని టోర్నీలో తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. ఈ విజయంతో పాక్ అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు.పాకిస్థాన్ సూపర్-8కు క్వాలిఫై అవ్వడంతో ఇప్పుడు మరోసారి భారత్ -- పాక్ హైవోల్టేజ్ పోరుకు రంగం సిద్ధమైంది. గ్రూప్ దశలో భారత్ చేతిలో ఓడిపోయిన పాకిస్థాన్, ఇప్పుడు సూపర్-8లో ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోంది. ఈ నెగ్గుకు రావడంతో టోర్నీలో అసలు సిసలు మజా మొదలైందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.




Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road. Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.